కొలనూర్ జాతరకు 50 ఏళ్లు

- అల్లిమాసాని చెరువు పక్కన గుట్టల్లో వెలిసిన సమ్మక్క
- ఈ ఏడాది జరిగేది 25వ జాతర
- మేడారం కోయపూజారులతో పూజలు
- 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహణ



మొక్కులు చెల్లిస్తున్న భక్తులు (ఫైల్)

ఓదెల: భక్తులు పారవశ్యం పొందేలా జంపన్నవాగు (అల్లిమాసాని చెరువు), చుట్టూ ఎత్తైన గుట్టలు, ఇరువైపులా పచ్చని పొలాలు మండలంలోని కొలనూర్ సమ్మక జాతర ప్రత్యేకతలు. కొలనూర్ జాతరకు ఈ ఏడాదితో 50ఏళ్లు పూర్తయ్యాయి. 1974లో అప్పటి సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు హయాంలో సమ్మక్కగుట్టల్లో జాతర ప్రారంభమైంది. మొట్టమొదటి జాతరకు చైర్మన్‌గా దండంరాజు వెంకటేశ్వర్‌రావు, పాలకవర్గ సభ్యులుగా పట్వారీ ముసిపట్ల గణపతిరెడ్డి, వైశ్యసంఘం నాయకులు గర్రెపల్లి శంకరయ్య, గోపాల్ కిషన్‌రావు దొరలు సారథ్యం వహించారు. అప్పటినుంచి కొలనూర్‌లో మేడారం కోయ పూజారుల సమక్షంలో వనదేవతల జాతర వైభవంగా నిర్వహిస్తున్నారు.

రెండు లక్షల మంది భక్తుల రాక



సమ్మక్కను తీసుకొస్తున్న కోయ పూజారులు (ఫైల్)

కోయపూజారులు వనదేవతల గద్దెల సమీపంలోని గుట్టల నుంచి సమ్మక్క కుంకుమ భరిణిని డప్పుచప్పుళ్లతో గద్దెల వద్దకు తీసుకెళ్లి ప్రతిష్ఠిస్తారు. సమ్మక్క జాతరలో రెండు లక్షల మంది భక్తులు మొక్కులు చెల్లిస్తారు. 21వ తేదీ నుంచి 24 వరకు జాతర జరగనుంది. మహారాష్ట్ర నుంచే కాకుండా వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు. సికింద్రాబాద్, కాజీపేట్, కొత్తగూడెం, సిర్‌పూర్‌కాగజ్‌నగర్, నాగ్‌పూర్ నుంచి రైళ్ల సౌకర్యం ద్వారా భక్తులు జాతరకు చేరుకుంటారు. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులు, ప్రయివేట్ బస్సుల ద్వారా జాతరకు చేరుకుంటారు. కొలనూర్ రైల్వేస్టేషన్ నుంచి రోడ్డు సౌకర్యం, జంపన్నవాగు, విద్యుత్, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు జాతర కమిటీ పేర్కొంది.

భక్తులకు సౌకర్యాలు



మ ఊళ్లో జరిగే సమ్మక్క జాతర కోసం వచ్చే భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశాం. సమ్మక్క గద్దెల చుట్టూ ప్రహరీ, రహదారులు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశాం. భక్తులు ఉండడానికి గుట్టల చుట్టూ చదును చేయించాం.

– కర్రె సంజీవరెడ్డి, గ్రామాభివృద్ధి సభ్యులు

ఇబ్బందులు తలెత్తకుండా..



కొలనూర్ గ్రామంలోని గుట్టల్లో జరిగే సమ్మక్క జాతరకు ఏర్పాట్లు చేశాం. రెండేళ్లకోసారి జరిగే జాతరకు లక్షకు పైగా భక్తులు వస్తుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారులు, నీడ సౌకర్యం, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేశాం.

– దేవిడి శ్యాంరెడ్డి, జాతర చైర్మన్



ముస్తాబైన సమ్మక్క-సారలమ్మ గద్దెలు

ఎమ్మెల్యే సహకారంతో పనులు



పెద్దపల్లి జిల్లాలో అత్యంత వైభవంగా జరిగే కొలనూర్ సమ్మక్క జాతరలో ఎమ్మెల్యే విజయరమణరావు సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టాం. రహదారి నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, నీడ సౌకర్యం, వైద్య సదుపాయాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సహకారంతో రక్షణ బందోబస్తు ఏర్పాటు చేశాం.

– బైరి రవిగౌడ్, కాంగ్రెస్ నాయకుడు

క్లుప్తంగా

ఆటో డ్రైవర్లకు అండగా ఉంటాం



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న శ్యాం

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆటోడ్రైవర్ల సమస్యలన్నింటినీ పరిష్కరించి అండగా ఉంటామని టీపీసీసీ కార్యదర్శి శ్యాం అన్నారు. గురువారం పెద్దపల్లిలో ఆయన ఆటో డ్రైవర్లతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ కాంగ్రెస్‌కు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికే మద్దతుగా నిలవాలని కోరారు. నాయకులు అంజి, తాజ్, నర్సయ్య, మల్లేశం ఉన్నారు.

సమ్మక్క జాతర పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లి, నుంచి హుస్సేన్‌మియా మీదుగా సమ్మక్క గద్దెల వరకు రహదారి పనులను మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ రహదారి నిర్మాణంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులకు సైతం ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంపీటీసీ నిర్మల, మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత, మాజీ ఎంపీటీసీ రాంచంద్రం, నాయకులు మల్లారెడ్డి, రమేశ్, నారాయణ, కొమురయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ముత్యంరావు

పెద్దపల్లిరూరల్: మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ముత్యంరావు అన్నారు. కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటస్వామి, సాగర్, సుద్దాల సతీశ్, మరియ, అన్వేష్, సుశీల, శంకర్, స్వప్న, దేవమ్మ, లింగయ్య ఉన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని యూనివర్సల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జిల్లాస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఇస్మాయిల్ తెలిపారు. బుధవారం బసంత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలస్థాయి పోటీలు నిర్వహించారు. కాగా పాఠశాల విద్యార్థి నోమన్ అహ్మద్ ప్లాస్టిక్ నిర్మూలన, సుస్థిర ఆహార వ్యవస్థ అనే అంశంపై రాసిన కవిత్వం, మరో విద్యార్థి నిహారిక నీటి పొదుపు, ఆరోగ్య అలవాట్లు అనే అంశంపై ఉపన్యసించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 12వ తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని ఇస్మాయిల్ వివరించారు. విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం.అఫ్జల్, ఉపాధ్యాయులు అభినందించారు.

దివ్యాంగులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని దివ్యాంగులకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం దివ్యాంగులైన చిన్నారులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్, పిట్టల వెంకటేశం, తమ్మనవేణి సతీశ్, పూసాల సాంబమూర్తి, దేశెట్టి రమేశ్, మల్లేశం పాల్గొన్నారు.

'బిరుదు' కుటుంబానికి పరామర్శ

సుల్తానాబాద్: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతిరావు పరామర్శించారు. గురువారం సుల్తానాబాద్‌లోని పాత జెండా వద్ద ఉన్న వారి గృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత, బిరుదు రాధాకృష్ణ, కుటుంబ సభ్యులు ఉన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తిరుపతిరెడ్డి



తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ధర్మారం: కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బొమ్మారెడ్డిపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ గాగిరెడ్డి తిరుపతిరెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ నియామక ఉత్తర్వుల్లో తెలిపారు. తిరుపతిరెడ్డిని గురువారం పార్టీ నాయకులు సన్మానించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్య రూప్లానాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహం, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్‌లు కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశంగౌడ్, యాదవ సొసైటీ అధ్యక్షుడు జంగ మహేందర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ గందం మహేందర్, నాయకులు చింతల జగన్మోహన్‌రెడ్డి, దేవి జనార్దన్, సోగాల తిరుపతి, కోమటిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వేణుగోపాల్, జనగామ తిరుపతి పాల్గొన్నారు.

ట్రినిటిలో వర్క్‌షాప్



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం జావా ఫండమెంటల్స్ సర్టిఫికేషన్ ప్రోగ్రాంపై మూడురోజుల వర్క్‌షాపు మొదలైంది. టాస్క్ రిసోర్స్ పర్సన్ ప్రణయ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం వర్క్‌షాప్ నిర్వహిస్తునఆనమని అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. ప్రిన్సిపాల్ మణిగనేశన్, ఏవో సురేశ్, రాజిరెడ్డి, కోఆర్డినేటర్స్ కౌసల్య, కృష్ణయ్య, స్వాతి, మధుశేఖర్, హెచ్‌వోడీలు నటరాజన్, ప్రభాకర్ ఉన్నారు.

మెప్మా ఆర్పీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

జ్యోతినగర్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్పీలకు పెండింగ్ వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మెప్మా సభ్యులు అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించి ప్రకటన విడుదల చేశారు. ఆర్పీలకు 2023 జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నెలకు రూ.4వేల చొప్పున, 2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు రూ.6వేల చొప్పున వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రూ.20వేల గౌరవ వేతనం ఇవ్వాలని వినతిపత్రం అందించారు.

అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కాంగ్రెస్

రామగిరి: కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్ ఆరోపించారు. గురువారం మండలంలోని నాగెపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేస్తే తొలగించడం సబబు కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కూల్చిన అధికారులపై, తప్పుడు ఫిర్యాదులు చేసిన నాయకులపై చట్టపరంగా పోరాటం చేస్తామన్నారు.

క్రమశిక్షణతో ముందుకు సాగాలి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ జూనియర్ కాలేజీలో ఫేర్‌వెల్ డే వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న ఉన్నత లక్ష్యాలను అధిగమించేందుకు క్రమశిక్షణతో ముందుకు సాగాలని గాయత్రీ విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి అందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

అబాకస్ పరీక్షలో ప్రతిభ



కమాన్‌పూర్: కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి అబాకస్ పరీక్షలో మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలకు చెందిన లక్ష్మి, కృష్ణ, అరవింద్ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్‌రెడ్డి అభినందించారు.

సంక్షిప్త వార్తలు

విజయవంతం చేయాలి

గోదావరిఖని: ఈనెల 17,18వ తేదీల్లో స్థానిక శారదానగర్ శిశుమందిర్‌లో జరిగే భారతీయ మజ్దూర్ సంఘ్ 4వ త్రైవార్షిక సభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బూర్ల లక్ష్మీనారాయణ కోరారు. గురువారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

పేరపల్లిలో కళాజాత ప్రదర్శన

కమాన్‌పూర్: మండలంలోని పేరపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కళాకారులు జనగామ రాజనర్సు, వెంకన్నగౌడ్, పద్మ, మల్లేశ్, రమ, రాజన్న, శ్రావణ్, రేణుక, శ్రీవల్లి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖనిటౌన్: పట్టణంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్ తెలిపారు. అధ్యక్షుడిగా రామటెంకి శ్రీనివాస్ (న్యాయవాది), కార్య నిర్వాహక అధ్యక్షుడు తిరుపతి, ఉపాధ్యక్షుడు జనగామ సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మహేందర్, నరేశ్, కోశాధికారి రాజేంద్రప్రసాద్, యువజన విభాగం అధ్యక్షుడు దూట అరుణ్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షులు కామెర పద్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సుల్తానాబాద్: ఈ నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య కోరారు. గురువారం పట్టణంలోని పూసాల రైస్‌మిల్ అసోసియేషన్ సమీపంలో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

జూలపల్లి: 16న నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులతో కలిసి సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు.

పరిశ్రమల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

గోదావరిఖని: పరిశ్రమల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని కోరుతూ డిప్యూటీ సీఎల్‌సీకి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కార్మికులకు నెలకు రూ.26వేల కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, నాయకులు కృష్ణ, శ్రీనివాస్, సీతారామయ్య, అనురాధ, విశ్వనాథ్ పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

జూలపల్లి: మండల కేంద్రంలోని బస్టాండు వద్ద యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కందుకూరి అంజయ్య, గౌస్ పాషా, భూషణం, ముమ్మడి రవి, అజిత్, రాజేశం, దాడి కుమార్, ఇరుగురాల ప్రభాకర్, సాయిగౌడ్, నెరువట్ల రమేశ్ ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేశారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల లోపు వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ప్రకటన చేసిన సందర్భంగా క్షీరాభిషేకం చేశారు.

ప్రత్యేక పూజలు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శివాలయంలో లక్ష 11వేల పువ్వులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మాస శివరాత్రి సందర్భంగా వ్యాపారులు ఐతు సతీశ్, రాధిక, కొమురవెల్లి సాయిరాం, జ్యోతి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు.

ఘనంగా పోచమ్మ కొలుపు



పెద్దపల్లిరూరల్: మండలంలోని తుర్కలమద్దికుంటలో గురువారం గ్రామస్తులు గ్రామదేవతలకు పూజలు నిర్వహించడంతో పాటు పోచమ్మ కొలుపు ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, నాయకులు గోపాల్‌రెడ్డి, మల్లేశం, సురేశ్, కిష్టయ్య, రాము, వెంకటి, సంపత్‌రెడ్డి, చంద్రయ్య, తిరుపతి, శ్రీను, కనుకయ్య, రాజేశం, లక్ష్మయ్య, స్వామి, వెంకటేశం, పోచాలు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పనులను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క సూచించారు. గురువారం రామగిరి మండలం వెంకట్రావుపల్లి, చందనాపూర్ గ్రామాల్లో పారిశుధ్యంపై చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో అధికారులు, నాయకులతో ఆమె పాల్గొన్నారు. గ్రామాల్లోని పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యదర్శి రమాదేవి, హరికృష్ణ, స్వాతి, నాయకులు కొమురయ్యగౌడ్, లక్ష్మణ్, సంపత్, శ్రీనివాస్‌గౌడ్, సుకన్య, మాసుక్ రబ్బాని, లక్ష్మయ్య, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లిలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, పాలకుర్తి ఎంపీడీవో జి.లలిత ఆధ్వర్యంలో గురువారం శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గ్రామంలోని డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడిక, రహదారిపై చెత్తను తొలగించారు. కార్యదర్శి పిడుగు రవి, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

కాల్వశ్రీరాంపూర్: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ జాహెద్ పాషా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో రామ్మోహనా చారి, ఎంపీవో గోవర్ధన్, కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతర అభివృద్ధి పనులకు భక్తుడి విరాళం



విరాళం ఇస్తున్న భక్తుడు నర్సయ్య

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనులకు హరిపురం గ్రామానికి చెందిన అక్కపాక నర్సయ్య రూ.30వేల విరాళం జాతర చైర్మన్ దేవిడి శ్యాంరెడ్డికి గురువారం అందజేశారు. 21 నుంచి 24వ తేదీ వరకు జరిగే వనదేవతల జాతరలో దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసి క్యూలైన్ నిర్మాణం కోసం విరాళం ఇచ్చినట్లు దాత పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్, కాంగ్రెస్ నాయకులు మద్దెల గట్టుయాదవ్, గాజుల శివశంకర్, కొండయ్య, గడ్డం రాజ్‌కుమార్, తుమ్మల మల్లయ్య, కొలిపాక వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

పెద్దపల్లి ఎంపీ టికెట్ మాదిగలకే కేటాయించాలి



మాట్లాడుతున్న బాపయ్య

మంథని: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు పెద్దపల్లి ఎంపీ టికెట్‌ను మాదిగ సామాజిక వర్గానికే కేటాయించాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య డిమాండ్ చేశారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ పరిధిలో 2.5లక్షలకు పైగా మాదిగ ఓటర్లు ఉన్నప్పటికీ ఇతర పార్టీలకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు మాదిగలకు ఎంపీ టికెట్ కేటాయించకుంటే మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అభ్యర్థిని ప్రకటించి గెలిపించుకుంటామని పేర్కొన్నారు. నాయకులు కోటగిరి పాపయ్య, నాతరి ప్రభాకర్, కాంపెల్లి ప్రభాకర్, పల్లె సదానందం, సంకెనపల్లి లక్ష్మయ్య, తగరం శంకర్‌లాల్, అక్కపాక సంపత్, వేల్పుల సురేశ్, బూడిద తిరుపతి ఉన్నారు.

రాజ్‌గిరి మహారాజుకు స్వాగతం పలికిన కాలనీవాసులు



సాష్టాంగ నమస్కారం యాత్రలో మహారాజ్

ఫెర్టిలైజర్‌సిటీ: గంగోత్రి నుంచి రామేశ్వరం వరకు సాష్టాంగ నమస్కారం చేసుకుంటూ యాత్ర చేస్తున్న రాజ్‌గిరి మహారాజ్‌కు గురువారం రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లో స్వాగతం పలికారు. గౌతమినగర్ చౌరస్తాలో అల్పాహారం అనంతరం యాత్రను పునఃప్రారంభించారు. కార్యక్రమంలో గౌతమినగర్, శాంతినగర్ వాసులు పాల్గొన్నారు.

పదవీకాలం ముగిసిన సర్పంచ్‌లకు సన్మానం



సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ముత్తారం: మండలంలోని 14 పంచాయతీల్లో పదవీకాలం ముగిసిన సర్పంచ్‌లను సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మేడగోని సతీశ్, ఎర్రం శారద, నెత్తెట్ల మహేందర్, వేల్పూరి సంపత్‌రావు, గాదం స్రవంతి, నూనె కుమార్, పర్శ లక్ష్మి, తూటి రజిత, సిరికొండ బక్కారావు, తుంగాని సమ్మయ్య, ఉప్పు సుగుణను గురువారం సన్మానించారు. ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, జెడ్పీటీసీ చెలుకల స్వర్ణలత, తహసీల్దార్ బండి రాజేశ్వరి, ఎంపీడీవో కలికోట శ్రీనివాస్ సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. ఎంపీవో వేణుమాధవ్, మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం



సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కమాన్‌పూర్: సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన పల్లె మంగ భర్త రాజేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1992–93లో మంగతో పాటు పదో తరగతి చదువుకున్న తోటి విద్యార్థులు గురువారం ఆమెకు రూ.70వేలు ఆర్థికసాయంగా అందజేశారు. ఎడ్ల శ్రీదేవి, కోలేటి చంద్రశేఖర్, కొంతం సత్యనారాయణ, గాదె సదయ్య, తాటిపల్లి శ్రీనివాస్, వెంకటేశ్, చందర్, రాంచందర్, అంజమ్మ, వినోద, భాగ్య తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులను వినియోగించుకోవాలి

జూలపల్లి: వ్యవసాయ పనులు చివరి దశకు చేరుకున్నందున ఉపాధి పనులపై దృష్టిపెట్టాలని ఎంపీడీవో వేణుగోపాలరావు సూచించారు. మండల కేంద్రంలోని వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఎంఎస్ సంఘాల మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపాధి పనులపై అవగాహన కల్పించారు.

కలెక్టర్‌కు రామగిరి ఖిలా చిత్రపటం బహూకరణ



రామగిరి: మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన యువకులు గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు రామగిరి ఖిలా చిత్రపటాన్ని బహూకరించారు. గతంలో గ్రామానికి చెందిన యువకులు రామగిరి ఖిల్లాను పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలని వినతిపత్రం అందించిన నేపథ్యంలో కలెక్టర్ ఖిల్లా సందర్శన చేశారు. ఖిల్లాను సందర్శించి పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ తెలిపినట్లు యువకులు చెప్పారు.

బ్లడ్ గ్రూప్ తెలిసి ఉండాలి

పెద్దపల్లిరూరల్: సమాజంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి రక్తదానం చేయాలంటే వారి బ్లడ్ గ్రూప్ ఏంటో తెలిసి ఉండాల్సిన అవసరముందని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కావేటి రాజ్‌గోపాల్ అన్నారు. పెద్దపల్లిలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీలో గురువారం స్టూడెంట్స్ ఫర్ సేవ ఆధ్వర్యంలో రక్తపరీక్షలు నిర్వహించి వారి బ్లడ్ గ్రూపు తెలిపారు. నాయకులు ఓమేశ్, ప్రవీణ్, రాజశేఖర్, సాయితేజ, అజయ్, అరవింద్, రాకేశ్, విష్ణు ఉన్నారు.